క్లుప్తంగా

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నూతనకల్ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్‌ఐ వై. నరేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజలకు ఓటు హక్కు–శాంతిభద్రతల పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఓటర్లు రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా శాంతియుతమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో ఘర్షణ వాతావరణం సృష్టించే వ్యక్తులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందిపాల్గొన్నారు.

కడియం రామచంద్రయ్య వాహనం తనిఖీ

నాగారం : తుంగతుర్తి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య వాహనాన్ని మంగళవారం నాగారం ఎక్స్‌రోడ్డులో పోలీసులు తనిఖీ చేశారు. తుంగతుర్తి వైపు నుంచి నాగారం వెళ్తుండగా నాగారంలోని సూర్యాపేట–జనగామ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి డబ్బు, మద్యం పట్టుబడలేదు. కార్యక్రమంలో ఎస్‌ఐ సైదులుగౌడ్, పోలీసు సిబ్బంది నాగరాజు, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో మంగళవారం నరసింహస్వామి శాంతి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే సహస్ర దీపారాధన, తులసి కల్యాణం జరిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్, ధనలక్ష్మి, సాయికీర్తి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అండగా గులాబీ జెండా


సూర్యాపేట రూరల్ : మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి


సూర్యాపేట రూరల్ : టేకుమట్లలో మంత్రి ర్యాలీకి హాజరైన జనం

- మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట రూరల్ : గులాబీ జెండా అందరికీ అండగా నిలుస్తుందని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట మండలంలోని ఎండ్లపల్లి, హనుమ తండా, టేకుమట్ల, పిల్లలమర్రి, బీబీగూడెం, దురాజ్ పల్లి, దాసాయిగుడెం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దామోదర్‌రెడ్డి పదేళ్ల పాలనలో సూర్యాపేట ఆగమైందని ఆరోపించారు. తనను మళ్లీ ఆశీర్వదిస్తే పిల్లలమర్రి, ఉర్లుగొండ, లింగమంతుల స్వామి గుట్ట, మూసీ ప్రాజెక్టుల సమూహంతో సూర్యాపేటను టూరిస్ట్ హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. మూసీ ప్రాజెక్టులో బోట్ హౌస్‌ల నిర్మాణంతో మూసీ ప్రాజెక్టుకు నూతన శోభ తెస్తానని తెలిపారు. సూర్యాపేటలో వెయ్యి ఎకరాల్లో డ్రైపోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తానని, ఐటీ పరిశ్రమను విస్తరించి 20 వేల మందికి పైగా యువతకు ఉపాధి కల్పిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : భాగ్యతండాలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం, తదితరులు

సూర్యాపేటలో ఎగిరేది గులాబీ జెండానే

సూర్యాపేట : సూర్యాపేటలో ఎగిరేది గులాబీ జెండానే అని మంత్రి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని 34, 35, 46 వార్డుల్లో ప్రచారం నిర్వహించి మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన సూర్యాపేటలో మంత్రి విజయాన్ని ఖాయం చేసిందని అన్నారు.

జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చివ్వెంల : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. బి.చందుపట్ల గ్రామంలో 400 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను చూపిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గెలిపించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం ప్రజలను కోరారు. మంగళవారం రంగయ్యగూడెం, భాగ్యతండా, భక్తాళాపురం గ్రామాల్లో నిర్వహించారు. అనంతారం గ్రామంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తొగరు కళావతి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, లింగానాయక్, దంతాల వెంకన్న, కట్ల నాగార్జున, పుట్ట సతీష్ పాల్గొన్నారు.


సూర్యాపేట : ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రి సతీమణి సునీత


చివ్వెంలలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

కేంద్రం చొరవతో అభివృద్ధికి కృషి

బీజేపీని గెలిపిస్తే అవినీతి రహిత పాలన

- నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నా
- జూనియర్ కాలేజీ, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తా
- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తా

తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి రామచంద్రయ్య



తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయి. ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే తుంగతుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సాక్షితో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు.

ప్రజల నుంచి మద్దతు లభిస్తుంది..

తుంగతుర్తి నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా కడియం సోమక్క చారిటబుల్ ట్రస్టు ద్వారా పేదలకు, విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నాం. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో 2018లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాను. అప్పటి నుంచి స్థానికులకు అందుబాటులో ఉంటూ ప్రత్యక్ష సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. పోటీ పరీక్షల కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇప్పించాను. కరోనా సమయంలో చాలా మందికి నిత్యావసర వస్తువులు అందించి వారికి బాసటగా నిలిచాను. బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాలు చేస్తున్నా.

ఎన్నికల్లో గెలిస్తే..

ఎన్నికల్లో గెలిస్తే నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తాను. నిరుద్యోగులకు జీవనోపాధి కల్పిస్తాం. రుద్రమ దేవి చెరువును రిజర్వాయర్‌గా మార్చి తాగు నీరు అందే విధంగా చూస్తాం. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం. క్రీడా రంగాన్ని అభివృద్ధి చేస్తాం.

ప్రజలు ఓటు విలువను కాపాడుకోండి

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని

దురాజ్‌పల్లి : నియోజకవర్గ ప్రజలు బీజేపీకి ఓటేసి ఓటు విలువను కాపాడుకోవాలని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని, అక్రమాలు, అవినీతికి పాల్పడే బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. తనను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతానని అన్నారు.


సూర్యాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు

ఆదరించండి.. అండగా ఉంటా

నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరిస్తా

- ప్రభుత్వ కాలేజీలు ఏర్పాటు చేయిస్తా
- పీహెచ్‌సీల్లో 30 పడకల సౌకర్యం కల్పిస్తా
- గ్రామాలకు బీటీ రోడ్లు వేయిస్తా
- ఇసుక అక్రమ రవాణా అడ్డుకుంటా

తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి సామేల్



తిరుమలగిరి : నేను ప్రజల మనిషిని.. వారి కష్ట, సుఖాల్లో పాలు పంచుకుంటా. 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నా. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నాయో నాకు తెలుసు. ఎన్నికల్లో స్థానికుడినైన తనను గెలిపిస్తే ప్రజలకు సేవ చేసుకుంటూ నిత్యం అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాక్షితో మాట్లాడుతూ పలు విషయాలు వెల్లడించారు.

ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తాం. తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ, తుంగతుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తా. మినీ బస్ డిపో నిర్మిస్తాం. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 30 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేయిస్తా. అన్ని గ్రామాలకు అంతర్గత రహదారులను బీటీలుగా మార్చుతా. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటా.

పేదలందరికీ సంక్షేమం..

ప్రతి గ్రామంలో నిరుపేదలందరికీ ఉచితంగా ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ భూములను అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీయే ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. అధికారంలోకి రాగానే గత పాలకుల అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తాం.

గాదరి కిషోర్‌ను గెలిపించాలని ప్రచారం

మద్దిరాల : బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని మండల గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోడి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం కుక్కడం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భిక్షం, నర్సయ్య, వీరస్వామి, లింగరాజు, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

నాగారం : గాదరి కిషోర్‌ను గెలిపించాలని మంగళవారం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండగాని అంబయ్యగౌడ్, కడియం పరమేశ్వర్, చిప్పలపల్లి సోమయ్య, కూరం వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : కిషోర్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. మంగళవారం కుంచమర్తిలో ఎంపీపీ, అర్వపల్లిలో జెడ్పీటీసీ ప్రచారం నిర్వహించారు. కొమ్మాలలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, కోడూరులో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, కాసర్లపహాడ్‌లో బొడ్డు రామలింగయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెంలో మొరిశెట్టి ఉపేందర్, తిమ్మాపురంలో వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్ బీఆర్‌ఎస్ శ్రేణులతో ప్రచారం జరిపారు.

నాగారం : కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు పేరాల ప్రవీణ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే దళారుల రాజ్యం వస్తుందని, ప్రజలు ఆలోచించి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

గాదరి కిషోర్‌కుమార్‌కే మాదిగల మద్దతు

నాగారం : తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రవీణ్ మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకల సమావేశంలో ఆయన మాట్లాడారు. గాదరి కిషోర్ కుమార్ కులాలకు అతీతంగా పనిచేస్తూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కడియం పరమేశ్వర్, మాదిగ యూత్ జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు పేరాల ప్రవీణ్ కుమార్, చిప్పలపల్లి మల్లేష్, ఉపేందర్, దేవరకొండ మురళీ, శ్రీను, ఎల్లయ్య, పరశురాములు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

నూతనకల్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగం జయసుధ, ముత్తారెడ్డి, యాదగిరి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

తుంగతుర్తి : ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జాతీయ మహిళా కాంగ్రెస్ సభ్యురాలు శివాని, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బాలె లక్ష్మమ్మ, తిరుమలప్రగడ రాహుల్, గణేష్, విజయ్, కొమిరెల్లి పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి మాజీ జెడ్పీటీసీ చిప్పలపల్లి కమలమ్మ, కన్నెబోయిన వెంకటభిక్షం, జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, చిప్పలపల్లి క్రాంతిబాబు, నర్సయ్య, రాజు, చిప్పలపల్లి సోమయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : సామేల్‌ను గెలిపించాలని కుక్కడంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల కొమరయ్య, మద్దెల రాములు, ముక్కాల రామ్మూర్తి, మద్దెల కాశీం, బర్పటి గోపాల్ పాల్గొన్నారు.

తుంగతుర్తిని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి


తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు


తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశానని, మూడవసారి గెలిపించి ఆశీర్వదించాలని తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌కుమార్ అన్నారు. ప్రచారంలో భాగంగా మంగళవారం తిరుమలగిరిలో ఎస్‌వీఎస్ ఫంక్షన్ హాల్ నుంచి స్థానిక తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల హామీలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ము ల స్నేహలత, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, దూపటి రవీందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ పాల్గొన్నారు. తిరుమలగిరిలో మంగళవారం పలువురు నాయకులు కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

అర్వపల్లి : బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి గెలిపించాలని ఎమ్మెల్యే కిషోర్ సతీమణి గాదరి కమల కోరారు. అర్వపల్లిలో మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగేందర్‌రావు, మాజీ ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్, మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, దేవాలయ చైర్మన్ సీహెచ్. విద్యాసాగర్, సర్పంచ్ బి. సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కె.పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ పి. ప్రభాకర్, కదారి నరేష్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


అర్వపల్లి : ర్యాలీలో పాల్గొన్న కమల, నాయకులు


బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి


తిరుమలగిరి : కేఆర్‌కే తండాలో ప్రచారం నిర్వహిస్తున్న కడియం రామచంద్రయ్య


తిరుమలగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న కడియం రామచంద్రయ్య సతీమణి సరస్వతి

తిరుమలగిరి : కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటే అభివృద్ధి వేగవంతం అవుతుందని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం కేఆర్‌కే తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యమని, ప్రతిఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించాలని కోరారు. అలాగే కడియం రామచంద్రయ్య సతీమణి సరస్వతి తిరుమలగిరిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవా ఎమ్మెల్యే ఉలాస్, వై.ధీన్‌దయాళ్, ఎం.యాదగిరి, బండారు శైలజ, ఈదులూరి జ్యోతి, పద్మ, సుభాష్ రెడ్డి, సోమయ్య, ఉమారాణి పాల్గొన్నారు.

కడియం రామచంద్రయ్యను గెలిపించాలి

మద్దిరాల : కడియం రామచంద్రయ్యను గెలిపించాలని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్ అన్నారు. మంగళవారం కుక్కడంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చామకూరి లింగయ్య, బొమ్మెర వెంకన్న, శిలివేరు వెంకన్న, బొమ్మెర రవి, బీసు పెద్ద వీరన్న, బీసు చిన్న వీరన్న, మర్రి పెద్ద ఉప్పలయ్య, మర్రి చిన్న ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం


ఆత్మకూర్ (ఎస్) : మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి


శ్రీహరిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న దామోదర్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం అందుతుందని, ప్రతిఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బోట్యాతండా, తుమ్మల పెన్‌పహాడ్, కోటపహాడ్, శెట్టి గూడెం, అస్లాతండా, ముక్తాకొత్తగూడెం, మిడ్తనపల్లి, బొప్పారం, ఏపూరు, నసింపేట, దాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి పలువురు నాయకులు ఆర్డీఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాల వెంకటరెడ్డి, కాకి కృపాకర్ రెడ్డి, జార్జిరెడ్డి, దామిడి రమేష్ రెడ్డి, బాష్పంగ్ భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు

భానుపురి : సూర్యాపేట పట్టణంలో మాజీ కౌన్సిలర్ వర్ధెల్లి శ్రీహరి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి మంగళవారం రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ, కాంగ్రెస్ నాయకులు వాసుదేవరావు, ధన మూర్తి, జావేదు, తన్వీర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.